**ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో గణనాధుని అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొనాలి**

- అంజనపల్లి ఎస్సీ కాలనీ యూత్ విగ్రహ దాత వంగూరు సత్యం.



2 లో





జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్గొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

శనివారం 26 సెప్టెంబర్ 2026 పేజీలు:13


# ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులకు ఘన స్వాగతం పలికిన

## బిఆర్ఎస్ నాయకుడు రామావత్ రమేష్ నాయక్

**దేవరకొండ, సెప్టెంబర్ 25,(ప్రజా జ్యోతి) :**

దేవరకొండ నియోజకవర్గంలోని వివిధ గురుకుల సంస్థల పాఠశాలలను సందర్శించేందుకు దేవరకొండ, కొండమల్లేపల్లి ప్రాంతాలకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మరియు కమిషన్ సభ్యులకు బిఆర్ఎస్ పార్టీ నాయకుడు రామావత్ రమేష్ నాయక్ ఘన స్వాగతం పలికారు. చైర్మన్‌తో పాటు విచ్చేసిన కమిషన్ సభ్యులు నేనావాత్ రాంబాబు నాయక్, ప్రవీణ్, లక్ష్మి నారాయణ, నీలాదేవి లను ఆయన సాదరంగా ఆహ్వానించారు.


మిగతా 2 లో





# సమస్యల పరిష్కారమే లక్ష్యంగా

# నకిరేకల్ అభివృద్ధి




## - అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేయాలి:

## - ప్రభుత్వ విప్ వేముల వీరేశ

**నల్లగొండ, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి ప్రతినిధి):**

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేసి నకిరేకల్ నియోజకవర్గాన్ని సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పిలుపునిచ్చారు. శుక్రవారం నకిరేకల్‌లోని వినాయక్ బాంకెట్ హాల్‌లో జిల్లా అధికారులతో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి అభివృద్ధి సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.

మిగతా 2 లో



# ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులకు ఘన స్వాగతం పలికిన బిఆర్ఎస్ నాయకుడు రామావత్ రమేష్ నాయక్

మొదటిపేజీ తరువాయి

ఈ పర్యటనలో భాగంగా కమిషన్ చైర్మన్, సభ్యులు మరియు రమేష్ నాయక్ హాస్టల్ లో విద్యార్థులకు అందుతున్న భోజనం, తాగునీరు, వసతి, పారిశుద్ధ్యం తదితర సౌకర్యాలను స్వయంగా పరిశీలించారు. అనంతరం హాస్టల్ లో ఉన్న సమస్యలను, విద్యార్థుల అవసరాలను ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా తాగునీటి సౌకర్యం, ప్రహరీ గోడ నిర్మాణం తదితర సమస్యలపై అక్కడి అధికారులు, ప్రజాప్రతినిధులతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమస్యలన్నింటినీ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు.అనంతరం రామావత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ... డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చూపిన మార్గంలో విద్యే సమాజంలో మార్పుకు అత్యంత శక్తివంతమైన సాధనమని పేర్కొన్నారు. హాస్టల్ లో ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని, కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్, ఆర్సీవో, ప్రిన్సిపాల్, ప్రభుత్వ ఉన్నత అధికారులు, స్థానిక సర్పంచ్ తో పాటు ప్రముఖ నాయకులు రామావత్ కళ్యాణ్ నాయక్, రామావత్ సక్రు నాయక్, జగన్ నాయక్, మూడావత్ జగ్రు నాయక్, గ్యార యాదగిరి, వెంకటయ్య, బాలు, సైదులు, ప్రవీణ్, అందుగుల కేశవులు మరియు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నకిరేకల్ అభివృద్ది

మొదటిపేజీ తరువాయి

ప్రజా పాలన ప్రభుత్వం వెయ్యి రోజులలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, ఆరు గ్యారంటీలతో పాటు సన్నబియ్యం, స్మార్ట్ రేషన్ కార్డులు, విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలో పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, ప్రారంభం కాని పనులను వెంటనే ప్రారంభించాలని, మంజూరు కావాల్సిన పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రస్థాయి నుంచి నిధులు తీసుకువచ్చి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసే బాధ్యత తనదని పేర్కొన్నారు.పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఆసిఫ్‌నగర్ కాలువకు మరమ్మతులు చేపట్టాలని, ఐటీపాముల, పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి కాలువల పనులను వేగవంతం చేయాలని సూచించారు. అందుబాటులో ఉన్న నీటిని వారబందీ ప్రకారం రైతులకు అందించేలా ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుపై దృష్టి

నకిరేకల్ నియోజకవర్గానికి జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల బ్రాంచ్‌ను తీసుకువచ్చే ఆలోచన ఉందని ఎమ్మెల్యే తెలిపారు. ఇందుకోసం 696 సర్వే నంబర్‌లోని 90 ఎకరాల భూమిని అప్పగించేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను కోరారు. బొల్లారం ప్రాంతంలోని 300 ఎకరాల ప్రభుత్వ భూమిని సంరక్షించాలని సూచించారు. నకిరేకల్ బస్టాండ్, పోలీస్‌స్టేషన్ మార్పునకు సంబంధించిన అనుమతులను తక్షణమే మంజూరు చేయాలని అన్నారు.చెరువుగట్టు, ఐటీపాముల ప్రాంతాల్లో గంజాయి వినియోగంపై వస్తున్న వార్తల నేపథ్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గంజాయి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను కోరారు. నకిరేకల్ పట్టణంలో పెట్రోలింగ్ పెంచాలని నల్గొండ డీఎస్పీని ఆదేశించారు.నకిరేకల్‌లో నూతనంగా ప్రారంభమైన 100 పడకల ఆసుపత్రిలో అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇందుకు సంబంధించిన అంచనాలను రూపొందించి సమర్పించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను కోరారు. మంజూరైన సబ్‌స్టేషన్ల భూసేకరణను వేగవంతం చేయాలని ట్రాన్స్‌కో అధికారులకు సూచించారు. లూజ్ వైర్ల సమస్యలను పరిష్కరించడంతో పాటు, విద్యుత్ కనెక్షన్ల కోసం డీడీలు చెల్లించిన వారికి వెంటనే కనెక్షన్లు మంజూరు చేయాలని ఆదేశించారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో నకిరేకల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులను పూర్తి చేయాలని సూచించారు. ఇంజనీరింగ్, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు తమ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు ప్రభుత్వ విప్‌కు తెలియజేయడంతో పాటు పనుల్లో వేగం ఉండేలా చూడాలని అన్నారు.స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి మాట్లాడుతూ పురోగతిలో ఉన్న పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని, ప్రారంభం కాని పనులను ప్రారంభించాలని సూచించారు. రాబోయే రోజుల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, నియోజకవర్గంలో ప్రతిపాదిత పనులు, పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు.సమావేశంలో ఆయా శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో చేపట్టిన పనులు, పథకాల వివరాలను వెల్లడించారు.






మున్సిపల్ చైర్మన్ రజిత శ్రీనివాస్, చిట్యాల మున్సిపల్ చైర్మన్ పందిరి శ్వేత, నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మంజుల, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు, సింగిల్ విండో చైర్మన్లు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు..



# ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో గణనాధుని అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొనాలి

మొదటిపేజీ తరువాయి

త్రిపురారం సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి)

మండల కేంద్రంలోని అంజనపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీ యూత్ ఆధ్వర్యంలో రేపు అనగా 26 సెప్టెంబర్ శనివారం సాయంత్రం 6 గంటల 45 నిమిషాలకు గణనాధుని తీర్థప్రసాదాలు అన్నప్రసాద కార్యక్రమంలో అంజనపల్లి గ్రామ వాసులు అందరూ భక్తిశ్రద్ధలతో పాల్గొనాలని అంజనపల్లి ఎస్సీ కాలనీ రామాలయం యూత్ యూత్ కమిటీ అధ్యక్షులు మడుపు బంగారి మడుపు మహేష్ మడుపు ప్రభాకరు మడుపుచినవీరయ్య మడుపు సైదయ్య మడుపు శ్రీనివాస్ వంగూరి వెంకన్న మడుపు రాంబాబు మడుపు సూరయ్య వంగూరి భద్రయ్య వంగూరి నాగయ్య వంగూరి శంకర్ వంగూరి ప్రవీణ్ లు ఉన్నారు.

# ఇండిపెండెంట్ అభ్యర్థిగా విజయం

## - ప్రజల సమస్యల పరిష్కరమే ప్రధాన లక్ష్యం

## - పార్టీలకు అతీతంగా గ్రామాభివృద్ధికి అడుగులు

## - సర్పంచి కట్ట మహేష్:



**చింతపల్లి సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి)**

స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేవారికి పార్టీల మద్దతు ఉన్నప్పటికీ గెలుపు కోసం అనేక ప్రయత్నాలు చేయాలి.అయినప్పటికీ గెలుస్తామనే ధీమా ఉండదు.అలాంటిది స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి గెలవాలంటే ప్రజల మద్దతుపై ఆధారపడి ఉంటుంది దీంతో పాటు ఆర్థికంగా అభివృద్ధి చెంది ఉండాలి.స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఎవరు ఉంటారు అనే కోణంలో ప్రజలు ఆలోసిస్తారు.కుర్మపల్లి గ్రామంలో కూడా ప్రజల అనుకున్నదే జరిగిందని చెప్పొచ్చు.స్థానికంగా ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించే వ్యక్తివైపే మొగ్గు చూపారు.ఇక చింతపల్లి మండలంలోని మొత్తం 36 గ్రామపంచాయతీలు ఉండగా గడియగౌరారం,గొడుకొండ్ల,కుర్మపల్లి గ్రామంలో ఇండిపెండెంట్ అభ్యర్థులు పోటీచేసి విజయం సాధిస్తే ఇందులో మూడు గ్రామపంచాయతీల్లో ఏకగ్రీవం చేయగా మిగిలిన పంచాయతీలో వివిధ పార్టీల తరుపున పోటీచేసి గెలుపొందిన అభ్యర్థులే ఉన్నారు.ఇక కుర్మపల్లి గ్రామపంచాయతీలో మాత్రం రాజకీయ పార్టీలకు భిన్నంగా పోటీ జరిగింది. కరుగట్టిన రాజకీయ నాయకులు ఉండగా ప్రధాన పార్టీలో పోటీచేసే నాయకులను పోలిస్తే ఇండిపెండెంట్ గా పోటీ చేసిన కట్ట మహేష్ మాత్రం గెలిచే అవకాశం లేదని ఎన్నికల సమయంలో ప్రచారం జరిగింది ఆ ప్రచారం మాత్రం నీళ్ళమీద రాతల్లా మారాయి.2008 సంవత్సరంలో మొదలైన కట్ట మహేష్ రాజకీయ ప్రస్థానం 2025లో సర్పచిగా నిలనెట్టింది.2008లో ఆవాహన లేని వయసులో మొదటిసారిగా 100 మందితో లోక్ సత్తా పార్టీ జెండాను ఆవిష్కరించారు.అక్కడ మొదబలైన రాజకీయం ఎవరికి తలొగ్గకుండా వివిధ పార్టీల్లో పని చేస్తూ ప్రజాల మన్ననాలు పొందుతూ మొదటిసారిగా వార్డు సభ్యునిగా పోటిచేసి గెలుపొందారు.అదే తరహాలో కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ 2025 స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సర్పచి అభ్యర్థిగా అవకాశం ఇస్తుందనే ఆలోచన కట్ట మహేష్ లో మొదలైన చివరికి ఆశించినట్లుగా టికెట్ రాకపోవడంతో చివరికి నిరాశే ఎదురైంది.ఇక చేసేది ఏమి లేక వెనుదిరగలన్న ఆలోచన లేకుండా కట్ట మహేష్ ఒంటరిగా స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకిదిగాడు.దీంతో నువ్వా నేనా అన్నట్లుగా ప్రధాన పార్టీలు అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారం



చేసుకున్నారు.కానీ ప్రజలు మాత్రం పార్టీలను,డబ్బును చూడలేదు ప్రధానంగా స్థానికంగా ఎవరు ఉంటారన్న ప్రజల ఆలోచననే మహేష్ విజయానికి దారితీసింది.దీంతో ఇండిపెండెంట్ గా పోటీ చేసిన కట్ట మహేష్ కి పట్టం కట్టారు.దీంతో గ్రామంలో ఒక్కసారిగా రాజకీయం తారుమారు అయింది.ఈ పంచాయతీలో మొత్తం 2155 ఓట్లు ఉండగా ప్రస్తుతం సర్పచిగా ఉన్న అభ్యర్థి కట్ట మహేష్ కి 636, ఓట్లు,కాంగ్రెస్ అభ్యర్థికి 633 ఓట్లు,బీజేపీ అభ్యర్థికి 375,బిఆర్ఎస్ అభ్యర్థికి 271 ఓట్లు రాగా మిగిలి ఇద్దరు ఇండిపెండెంట్ అభ్యర్థులకు తలో 7,9ఓట్లు వచ్చినట్లు తెలుస్తోంది.ఇండిపెండెంట్ పోటీ చేసిన కట్ట మహేష్ 03 ఓట్లతో గెలుపొందారు.ఇక గ్రామస్తులకు ఇచ్చిన హామీలను నెరవేర్పు కోసం నిత్యం గ్రామస్తులతో మమేకమై ఒక్కొక్కటిగా సమస్యలు పరిష్కరిస్తున్నట్లు తెలుస్తోంది.కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన గ్రామ అభివృద్ధి జరగాలంటే అధికార పార్టీతోనే సాద్యం అనుకున్నాడు.దీంతో సర్పచి గ్రామ సమస్యలను ఎమ్మెల్యే బాలు నాయక్ దృష్టికి తీసుకుపోవడంతో సమస్యలను పఫీసకరొస్తున్నట్లు సర్పచి తెలిపారు.కుర్మపల్లి గ్రామంలో ఉన్న పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణంతో పాటు రెండు నీళ్ల బోర్లు వేసినట్లు ఆయన తెలిపారు.గత 50 ఏళ్ల క్రితం గ్రామపంచాయతీ భూమి కబ్జాకు గురైనట్లు తెలిపారు అదే భూమిని గ్రామపంచాయతీ స్వాధీనం చేసుకున్నట్లు సర్పంచి తెలిపారు.ఇలా వివిధ పనులకు గ్రామ అభివృద్ధి కోసం దాదాపు 35 నుండి 40 లక్షల ఖర్చు చేసినట్లు గుర్తు చేశారు.గ్రామంలో ప్రధాన సమస్యలు:గ్రామంలో ప్రధానంగా రోడ్ల సమస్యలు తీవ్రంగా ఉంది.వర్షాలు కురిస్తే గ్రామం ఇరువైపులా నుండి గ్రామంలోకి రావాలన్న వర్షపు నీరు నిలువ ఉండటంతో గుంతలు ఉండే ప్రదేశాన్ని గుర్తించక పోవడంతో ప్రమాదాలు జరిగిన సంఘటన కూడా చోటుచేసుకుంది.దీంతో పాటు సీసీ కెమెరాల ఏర్పాటు,డ్రైనేజీ సమస్య గ్రామస్తులను పట్టిపీడిస్తుంది. వర్షాలు కురవడంతో వచ్చే నీరు ఇండ్లలోకి వెళ్లడంతో గ్రామస్తులు ఇబ్బంది పడుట్టున్నారు.ఇక గ్రామంలో కరంట్ సమస్య సమస్యతో రైతులతో పాటు గ్రామస్తులు ఇబ్బంది పడుట్టున్నారు.ఈ సమస్యలను ఎమ్మెల్యే బాలు నాయక దృష్టిలో పెట్టుకొని గ్రామానికి నిధులు కేటాయిచి గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తారని సర్పచి కట్ట మహేష్ ఆశాభావం వ్యక్తం చేశాడు.

# ప్రతి ఒక్కరూ భక్తి భావంతో మెలగాలి

## - రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చివరి వెంకన్న యాదవ్

### - గణేశుని లడ్డూకు రూ.56 వేల ధరకు దక్కించుకున్న వెంకన్న యాదవ్ కుటుంబం

### - భక్తిశ్రద్ధలతో గణేశుని శోభాయాత్రలో పాల్గొన్న చెవిటి వెంకన్న యాదవ్ కుటుంబం



**తుంగతుర్తి, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):**

మద్దిరాల మండలం గుమ్మడవెల్లి గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన గణేశుని లడ్డూ భారీ వేలంలో సూర్యాపేట డీసీసీ మాజీ అధ్యక్షులు, రాష్ట్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ కుమారుడు చెవిటి సూర్య యాదవ్ పాల్గొని రూ.56 వేల తో గణేశుని లడ్డూను దక్కించుకున్నారు.అనంతరం నిర్వహించిన గణేశుని శోభాయాత్రలో చెవిటి వెంకన్న యాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. గణేశుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.గ్రామంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణేశునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తి భావంతో మెలుగుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నిర్వాహకులు కోరారు.

# రాములు పార్థివ దేహానికి పూలమాలలు

**ఆలేరు సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ లక్కాకుల రాములు అనారోగ్యంతో మృతిచెందగా శుక్రవారం ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్, వైస్ చైర్మన్ ఆంజనేయులు, కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అక్టోబర్ 5 తేదీన బైక్ ర్యాలీని జయప్రదం చేయాలి

**ఆలేరు సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి)**

అక్టోబర్ 5వ తేదీన అడ్డగూడూరు మండలం నుండి భువనగిరి వరకు జరుగు బైకు ర్యాలీని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కూరేల రమేష్ ఆధ్వర్యంలో కరపత్ర ఆవిష్కరించారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మేడి పాపన్న ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు కేదాసు మోహన్ పిలుపుమేరాకు జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్ అధ్యక్షతన కరపత్ర ఆవిష్కరణ చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ అభయాసం పథకాన్ని అమలుపరచడానికి మరియు ఎస్సీల అసైన్డ్ భూములను పట్టా భూములుగా మార్చాలని అలాగే అర్హులైన మాదిగలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి బైరపాక నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి సంఘీ స్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్, కార్యదర్శి వెంకట్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మహేందర్ గౌరవాధ్యక్షులు బిక్షపతి జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ యాదయ్య రమేష్ సురేష్ చిరంజీవి కృష్ణ మచ్చ గిరి బాలరాజు మురళి గిరి నరేష్ చంద్రయ్య మధు తదితరులు పాల్గొన్నారు.



# గర్భిణీలు ,బాలింతలు పోషకాహారం తీసుకోవాలి

## పోషణ అభియాన్ నిర్వాహకులు స్వప్న ,నికిత

**ఆలేరు సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)**





గర్భిణీలు బాలింతలు పోషకాహారం తీసుకోవాలని పోషణ అభియాన్ నిర్వాహకులు స్వప్న నికిత అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలోని ఎనిమిదవ అంగన్వాడి సెంటర్లో సూపర్వైజర్ ఉమారాణి, ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తుకు మొదటి 1000 రోజులు చాలా కీలకమని అన్నారు. గర్భం దాల్చినప్పటి నుండి రెండు సంవత్సరాల వరకు సరైన పోషకాహారం అందిస్తే పిల్లలు ఆరోగ్యంగా తెలివిగా ఎదుగుతారని అన్నారు. రక్తహీనతను నివారించడానికి ఆకుకూరలు పండ్లు పప్పు దినుసులు తీసుకోవాలని చెప్పారు. గర్భిణీలు బాలింతలు చిన్నారుల తల్లిదండ్రులు ప్రతి ఒక్కరూ అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న బాలవర్ధక ఆహారం గుడ్లు పాలు ప్రతి ఒక్కరు చదివినియోగం చేసుకోవాలని అన్నారు ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ కళ్యాణి, అంగన్వాడీ టీచర్లు శారద, అనురాధ సరిత ఆయా కవిత పాల్గొన్నారు.

# ట్రైబల్ హాస్టల్‌లో ఎస్సీ, ఎస్టీ కమిషన్ తనిఖీ







**కొండమల్లేపల్లి, సెప్టెంబరు 25, (ప్రజాజ్యోతి):**

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్‌ను తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు శుక్రవారం తనిఖీ చేశారు. కమిషన్ సభ్యుడు బక్కి వెంకటయ్య ఆధ్వర్యంలో నేనావత్ రాంబాబు నాయక్, శంకర్, రేణిగుంట్ల ప్రవీణ్‌కుమార్, కొంకటి లక్ష్మీనారాయణ, కుశురాం నీలాదేవి తదితరులు హాస్టల్‌ను సందర్శించారు. విద్యార్థులకు అందుతున్న వసతులు, సౌకర్యాలను పరిశీలించారు.హాస్టల్‌లో విద్యార్థులకు అందిస్తున్న భోజనం, తాగునీరు, వసతి, పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించిన కమిషన్ సభ్యులు.. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. హాస్టల్‌లో నెలకొన్న సమస్యలను ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా తాగునీటి సౌకర్యం, ప్రహరీ గోడ తదితర సమస్యలపై అధికారులు, ప్రజాప్రతినిధులతో చర్చించారు. సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చూపిన మార్గంలో విద్యే సమాజ మార్పుకు ప్రధాన సాధనమని కమిషన్ సభ్యులు పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ప్రగతిశీల తల్లిదండ్రుల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు గ్యార యాదగిరి, సహాయ కార్యదర్శి రామావత్ బాలు నాయక్ కమిషన్ సభ్యులను శాలువాతో సత్కరించారు. అనంతరం జిల్లాలోని గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను కమిషన్ సభ్యుల దృష్టికి తీసుకెళ్లారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.కార్యక్రమంలో సబ్‌కలెక్టర్, ఆర్‌సీవో, ప్రిన్సిపాల్, ప్రభుత్వ అధికారులు, స్థానిక సర్పంచ్‌తో పాటు నాయకులు, హాస్టల్ సిబ్బంది, అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):**

తెలంగాణ ఉద్యమకారులు ఈనెల 27 ఆదివారం చలో యాదగిరి గుట్ట కృతజ్ఞత సభ పోస్టర్ను ఆవిష్కరించి, ఆ యొక్క సభ కు ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టి యు ఎఫ్ మండల అధ్యక్షులు కత్తుల దాస్ మహాజన్, పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోమండల నాయకులు ఆది మల్ల యాదగిరి, ముంత వెంకన్న, మిరియాల సైదులు, సత్తయ్య, యూసఫ్, నరేష్, ప్రసాద్, నాగరాజు, రమేష్, శేఖర్ పాల్గొన్నారు.



# పబ్లిక్ కి జాన్ గయేతక్ దేక్తే క్యా కమిషనర్ సాబ్ బోలో

## - కుక్కలు నివారించాలని
## - బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ వద్ద ధర్నా
## - రెండు రోజుల్లో కుక్కలు పట్టకపోతే మున్సిపాలిటీ ని ముట్టడిస్తామని
## - అల్టిమేటం జారీ చేసిన- పట్టణ బి ఆర్ ఎస్







**భువనగిరి,సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి)**

భువనగిరి పట్టణం లోని 35వార్డుల్లో కుక్కలు కోతులు పసి పిల్లలను,మరియు,సామాన్య ప్రజలను కరుస్తున్నాయని పట్టణ,ప్రజలు భయం భయం తొ జీవితం ఎల్లదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

మున్సిపాలిటీ కార్యాలయం వద్ద,బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ధర్నా నిర్వహించిన మున్సిపాలిటీ డి ఈ కి వినతి పత్రం అందజేసిన పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొద్ది రోజుల ముందు 32వ, వార్డు పరిధిలోని చిన్న బాబును కుక్కలు పీక్కోని తిన్నాయని బాబు కనుగుడ్డు సైతం పోయిందని కంటి చూపు కూడా కోల్పోవడం జరిగిందని గుర్తు చేసారు. అదే విధంగా రెండు రోజుల క్రితం 27వ,వార్డు లొ చిన్న బాబును సైతం కుక్కలు ఇష్టం వచ్చినట్టు కొరికాయని అతడికి తీవ్ర రక్త స్రావం అయిందని అన్నారు. కోతులు కుక్కలు భువనగిరి పట్టణం లొ విపరీతంగా పెరిగిపోయాయని నామ మాత్రం గా కమిషనర్ కొన్ని కుక్కలు కోతులను పట్టుకొని అయిపో యాయని చెప్పడం విడ్డురమని అన్నారు.ఇక పోతే ఇప్పుడు రెండు రోజుల్లో కుక్కలు కోతులు భువనగిరి పట్టణ వార్డు ల్లో పట్టుకొని అడవిలోకి వదిలేయకాపోతే బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లొ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి పలు వార్డుల కౌన్సిలర్లు మైనారిటీ నాయకులు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ పిల్లలను మానసికంగా వేధింపులకు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి మండల విద్యాధికారికి వినతి పత్రం అందజేత

**ఆలేరు సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఏకశిలా హై స్కూల్ యజమాన్యం స్కూల్ పిల్లలను మానసికంగా వేధింపులకు గురి చేస్తున్న విషయంపై తగు చర్యలు తీసుకోవాలని ఆలేరు మున్సిపాలిటీకి చెందిన శాగంటి కృష్ణ మండల విద్యాధికారి ఎర్ర లక్ష్మి కి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆలేరు మున్సిపాలిటీలోని ఏకశిలా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో యజమాన్యం అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు ఫీజులు చెల్లించినప్పటికీ అదనపు ఫీజులు అంటూ బెదిరింపులకు గురి చేస్తున్నారు. స్కూల్ విద్యార్థులకు సరైన టీచింగ్ స్టాఫ్ లేకుండా వారికి సరైన విద్యా అర్హతలు లేకున్నా వారితో టీచింగ్ చేయిస్తూ కేవలం ఫీజు కొరకే స్కూల్ నడిపిస్తున్నారని. ఎవరైనా విద్యార్థులు అదే అకాడమిక్ ఫీజులు చెల్లించకుంటే తల్లిదండ్రులకు చెప్పాల్సి ఉండగా అలా చేయకుండా తోటి విద్యార్థుల ముందే వారిని నిలబెట్టి విద్యార్థులను మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నారు. దీంతో స్కూల్ వెళ్లాల్సిన విద్యార్థులు ఏకశిర స్కూల్ అంటేనే భయపడుతున్నారు. కావున ఫీజులు చెల్లించకుంటే




విద్యార్థులను మానసికంగా వేధిస్తూ వారిని ఎండలో నిలబెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్న ఏకశిలా స్కూలు యజమాన్యంపై చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలోని వర్ధమానిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని సింగ్య తండా సమీపంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, కమిషన్ సభ్యులు శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు మాట్లాడుతూ.. శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆశీస్సులు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని, ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.అనంతరం స్థానిక సర్పంచ్ మూడవ ప్రణీత మంతు నాయక్ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రణీత మంతు నాయక్, ఉప సర్పంచ్ రావుల వెంకటమ్మ, రాయప్రోలు మురళి అయ్యగారు, హనుమాన్ శక్తి జాగరణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు రమేష్, కిషన్, మోహన్, గణేష్, ఏటెల్లి రాంబాబు, నేతాళ్ల యాదయ్య, భూతరాజు ఆంజనేయులు, బోడ శివ, మేకల అనిల్, మాడెం గిరి తదితరులు పాల్గొన్నారు.



# లారీ ఢీ కొని వ్యక్తి దుర్మరణం

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 25,(ప్రజాజ్యోతి):**

మిర్యాలగూడ పట్టణంలోని ఫ్లైఓవర్ వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ ఢీకొని ధనావత్ మంగ్తా (61) దుర్మరణం చెందారు. దామరచర్ల మండలం కేజేఆర్ కాలనీ గ్రామపంచాయతీ పరిధిలోని పెద్ద తండా కు చెందిన మృతుడు మిర్యాలగూడ బ్యాంకులో పని ఉండి తన టీవీఎస్ బైక్ పై వస్తుండగా సాగర్ రోడ్డు నుండి హైదరాబాద్ వెళ్లే లారీ ని డ్రైవర్ షేక్ ఖాజా వారిని నిర్లక్ష్యంగా నడిపి బైకును బలంగా ఢీకొట్టడంతో ముందు టైర్లు కిందపడి మృతుడి తల చిధ్రమై అతడిక్కడ మృతి చెందాడు. మృతుడి కుమారుడు కృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టూ టౌన్ ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు.



# వీరనారి చిట్యాల (చాకలి) ఐలమ్మ 131 వ జయంతి ఉత్సవాలను జయప్రదం చేద్దాం

## - ఆలేటి అనిల్ కన్వీనర్. జయంతి ఉత్సవ కమిటీ



**ఆలేరు సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)**

భూమికోసం, భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం, పోరాడి గెలిచిన వీర మహిళ చాకలి ఐలమ్మ 131 వ జయంతి ఉత్సవాలను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాల కమిటీ కన్వీనర్ ఆలేటి అనిల్ పిలుపునిచ్చారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటములో దొరల నిరంకుశత్వానికి ఎదురోడి పోరాడి గెలిచిన వీర వనిత చాకలి ఐలమ్మ అన్నారు. తెలంగాణ మహిళల పౌరుషానికి ప్రతీక చిట్యాల ఐలమ్మ అని అన్నారు. ఆనాటి నిజాం దొరల నిరంకుశత్వానికి చిట్యాల ఐలమ్మ పోరాడి విజయం సాధించారని,, పోరాడితే పోయేదేమీ లేదని, బానిస సంకెళ్లు తప్ప అని,, ఆనాడే ఐలమ్మ స్ఫూర్తినిచ్చారని తెలిపారు. స్వాతంత్రం వచ్చి ఇన్నేళ్లు గడిచినా ఇంకా అక్కడక్కడ దొరల అహంకారం,కొన్ని సంఘటల ద్వారా మనం చూస్తూనే ఉన్నాం. ఐలమ్మ స్ఫూర్తితో దుహంకారానికి ఎదురొడ్డి పోరాడాల్సిన అవసరం ఉందని తెలిపారు. చిట్యాల ఐలమ్మ ఏ కులం కోసమో పోరాడింది కాదని తెలంగాణ పౌరుషంతో దొరల దుహంకారంపై పోరాడి గెలిచిన వీర వనితని తెలిపారు. కోఠి మహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయం గా పేరు ప్రకటించడం పై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అర్హులందరికీ పారదర్శకంగా 'చేయూత' పింఛన్లు

## - మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి

**హాలియా,సెప్టెంబరు 25 (ప్రజా జ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'చేయూత' పింఛన్ల కార్యక్రమంలో భాగంగా హాలియా పురపాలక సంఘ పరిధిలో నూతనంగా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల విచారణ ప్రక్రియ క్షేత్రస్థాయిలో వేగవంతంగా కొనసాగుతోంది. ఈ పరిశీలన ప్రక్రియను శుక్రవారం హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి పట్టణంలోని వివిధ వార్డుల్లో స్వయంగా పర్యటించి తనిఖీ చేశారు. అధికారులతో కలిసి దరఖాస్తుదారుల నివాసాలకు వెళ్లిన ఆయన,పరిశీలన జరుగుతున్న తీరును నేరుగా ఆరా తీశారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరినీ పారదర్శకంగా గుర్తించాలని, వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి జాబితాలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నూతనంగా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారి అర్హత వివరాలు, పత్రాలను పరిశీలించి నమోదు చేసుకున్నారు. పారదర్శకతకు ప్రాధాన్యమిస్తూ,ఏ ఒక్క అర్హులైన లబ్ధిదారుడికీ అన్యాయం జరగకుండా విచారణ ప్రక్రియను నిష్పక్షపాతంగా, వేగవంతంగా పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులకు చైర్మన్ స్పష్టం చేశారు.



# యాదగిరిగుట్ట ఫ్లైఓవర్ తొలగింపునకు గ్రీన్ సిగ్నల్

## మాట ఇచ్చి నెరవేరుస్తున్న బీర్ల ఐలయ్యకు స్థానికుల కృతజ్ఞతలు

**ఆలేరు సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో అనాలోచితంగా నిర్మించిన ఫ్లైఓవర్ బ్రిడ్జి తొలగింపునకు గ్రీన్ సిగ్నల్ రావడంతో స్థానిక దుకాణదారులు, నివాస ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ని స్థానికులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేకు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి తమ అభినందనలు తెలియజేశారు. ఎన్నికల సమయంలో యాదగిరిగుట్ట ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఫ్లైఓవర్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. ఫ్లైఓవర్ కారణంగా దుకాణదారులు, నివాస ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు త్వరలో తొలగిపోతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఫ్లైఓవర్ సమస్య పరిష్కారానికి కృషి చేసినట్లు తెలిపారు. ఇప్పటికే బ్రిడ్జి తొలగింపునకు సంబంధించి అనుమతులు, చర్యలకు గ్రీన్ సిగ్నల్ లభించిందని చెప్పారు. వారం రోజుల్లో ఫ్లైఓవర్ బ్రిడ్జి కుదింపు పనులు ప్రారంభమవుతాయని ప్రజలకు హామీ ఇచ్చారు. యాదగిరిగుట్ట అభివృద్ధి, భక్తులు, స్థానిక ప్రజలు, వ్యాపారుల సౌకర్యం కోసం అవసరమైన చర్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి



పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ఫ్లైఓవర్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారికి స్థానిక దుకాణదారులు, నివాస ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఫ్లైఓవర్ కుదింపు పనులు త్వరలో ప్రారంభం కానుండటంతో తమకు ఎంతో ఉపశమనం కలుగుతుందని వారు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని కలిగి ఉండాలి - మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్

**నూతనకల్. సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):**

ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని కలిగి ఉండాలని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు.. శుక్రవారం మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తి శ్రద్ధలతో పూజలు చేసి స్వామివారి ఆశీస్సులు పొందారు.. అనంతరం పిఎసిఎస్ మాజీ చైర్మన్ కనకటి వెంకన్న ఆధ్వర్యంలో కిషోర్ ను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో మున్న మల్లయ్య యాదవ్ దావల వీరప్రసాద్ బత్తుల సాయిల్ గౌడ్ జక్కి పరమేష్ పెద్దింటి మధు గాజుల తిరుమల్ రావు కప్పల రామ్మూర్తి మన్యం రమేష్ సైదులు కనకటి లింగయ్య అంజి శ్రావణ్ వెంకటేశ్వర్లు మహేష్ గణేష్ బచ్చయ్య సర్పంచులు మహేశ్వరం మల్లికార్జున్ చురుకంటి లావణ్య మధుసూదన్ రెడ్డి గాడిదల లింగరాజు యాదవ్ కాసా నరేందర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు




# స్వయంభు వరసిద్ధి వినాయక ఆలయంలో చండీ హోమం

## - వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఘనంగా పూజలు

## - భారీగా తరలివచ్చిన భక్తులు.. తీర్థప్రసాదాల వితరణ







**చౌటుప్పల్, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)**

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జాతీయ రహదారి65 పక్కన గల కొయ్యలగూడెం రెవెన్యూ పరిధిలోని శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవాలయంలో శుక్రవారం చండీ హోమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. నవరాత్రోత్సవాల్లో భాగంగా ఉదయం నుంచే ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల నడుమ చండీ హోమ క్రతువును శాస్త్రోక్తంగా జరిపించారు. స్వామివారికి విశేష అభిషేకాలు, పూజలు నిర్వహించి హోమగుండంలో ప్రత్యేక పూజా ద్రవ్యాలను సమర్పించారు. అనంతరం భక్తిశ్రద్ధలతో పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. లోకకల్యాణార్థం, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ఈ హోమం జరిపినట్లు అర్చకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాల వితరణ చేపట్టారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు.

# చిన్నారి హర్షితను వరించిన 'లక్కీడ్రా' స్కూటీ.!

**హాలియా,సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)**




లక్ష్మీ గణపతి యూత్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన లక్కీ డ్రా పోటీల్లో చిన్నారి హర్షిత విజేతగా నిలిచి అందరి దృష్టిని ఆకర్షించింది. డ్రాలో ప్రథమ బహుమతి సాధించిన హర్షితకు కమిటీ సభ్యులు గురువారం బహుమతిగా వచ్చిన స్కూటీని అందజేశారు.ఇటీవల నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా లక్ష్మీ గణపతి యూత్ కమిటీ లక్కీ కూపన్ డ్రా పోటీని ఏర్పాటు చేసింది. గురువారం నిర్వహించిన డ్రాలో హర్షిత విజేతగా నిలిచినట్లు నిర్వాహకులు వెల్లడించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు, చిన్నారి హర్షితతో పాటు ఆమె కుటుంబ సభ్యులకు స్కూటీ తాళాలను అప్పగించి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.లక్కీ డ్రాలో స్కూటీ గెలుచుకోవడంతో హర్షిత కుటుంబంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.కార్యక్రమంలో లక్ష్మీ గణపతి యూత్ కమిటీ సభ్యులు బచ్చు సతీష్,పొట్టుముత్తు వెంకటేష్, పోలిశెట్టి మహేష్,నోముల మహేష్,కర్నాటి గురునాథం, ఉప్పల శ్రీనివాస్, పగిడిమర్రి వెంకటేష్,నోముల నరేష్, పొట్టుముత్తు మణిదీప్,బచ్చు విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**చింతలపాలెం, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):**



ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని చింతలపాలెం మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులతో పాటు జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవా ర్డులు అందుకున్న ముగ్గురు ఉపాధ్యాయులను జడ్పీహెచ్ఎస్ చింతలపాలెం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో సత్కరించారు. మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎం. సత్తిరెడ్డి, (జీహెచ్ఎం, జడ్పీహెచ్ఎస్ వెంకటనరసింహపురం) టీ. ప్రసన్న, (ఎస్ఓ, కేజీబీవీ చింతలపాలెం) డి. లక్ష్మీనారాయణ, (ఎస్ఏ (గణితం), ఎంపీయూపీఎస్ వజినేపల్లి) ఎం. వీరభద్రయ్య, (ఎస్జీటీ, ఎంపీయూపీఎస్ కిష్టాపురం) కె. సుగుణ, (ఎస్జీటీ, ఎంపీయూపీఎస్ కిష్టాపురం) ఎస్. రజని, (ఎస్జీటీ, ఎంపీపీఎస్ కొత్తగూడెం) ఆర్. ధనలక్ష్మి, (ఎస్జీటీ, ఎంపీపీఎస్ తండ చింతలపాలెం) కె. ప్రమీల, (ఎస్జీటీ, ఎంపీపీఎస్ చింతలపాలెం) అవార్డులు అందుకున్నారు. అదేవిధంగా జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్న బొల్లవరపు శ్రీనివాసాచారి, ఎస్ఏ (గణితం), జడ్పీహెచ్ఎస్ చింతలపాలెం, గండికోట పవన్ కుమార్, ఎస్ఏ (ఫిజికల్ సైన్స్), జడ్పీహెచ్ఎస్ తమ్మవరం, ఉద్దోజు శ్రీనివాసాచారి, ఎస్జీటీ, ఎంపీపీఎస్ ఎస్సీ కాలనీ దొండపాడు ఉపాధ్యాయులను కూడా మండల స్థాయిలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులను మండల విద్యాధికారి ఎన్ శ్రీనివాస్ అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మానం కార్యక్రమము

## - వచ్చే విద్యా సంవత్సరానికి విద్యార్థుల శాతం పెంచడమే మా లక్ష్యం...

## - మండల తాసిల్దార్ కమలాకర్

**అనంతగిరి (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 25 2026**

అనంతగిరి మండల కేంద్రంలో గురుపూజోత్సవం సందర్భంగా అనంతగిరి మండలానికి సంబంధించి మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు 13 మందిని మరియు జిల్లా స్థాయి అవార్డు పొందిన ఇద్దరికీ సెప్టెంబర్ 25 వ తేదీన మండల విద్యా వనరుల కేంద్రంలో సన్మానం చేయనైనది. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి తల్లాడ శ్రీనివాసరావు అధ్యక్షత వహించినారు. ముఖ్య అతిథిగా అనంతగిరి మండల తహసిల్దార్ కమలాకర్ పాల్గొన్నారు.మండల తాసిల్దారు కమలాకర్ మాట్లాడుతూ మన మండలం నుండి జిల్లా స్థాయికి ఇద్దరు ఎంపిక కావడం మరియు 13 మంది మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు ఎంపిక కావడం చాలా గొప్ప విషయము అనీ, వచ్చే విద్యా సంవత్సరం కూడా కనీసము 15 నుండి 20 శాతం విద్యార్థుల నమోదును పెంచాలని ఈ సందర్భంగా తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు



పురుషోత్తం, లక్ష్మీ నరసయ్య, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సలీమా, సుజాత, వెంకటేశ్వర్లు మరియు యుటిఎఫ్ మండల అధ్యక్షులు మండవ ఉపేందర్ , పి ఆర్ టి యు మండల అధ్యక్షులు జహీర్, ఎస్ టి యు మండలాధ్యక్షుడు ఖాసిం, టీజీ యూఎస్ మండల అధ్యక్షుడు భూక్య వెంకటేశ్వర్లు, రిసోర్స్ పర్సన్ లు రంగయ్య, నాంచారయ్య ,శేఖర్ నాగేందర్ రెడ్డి మరియు ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# లింగమ్మ మృతి పార్టీకి తీరని లోటు

**నూతనకల్..సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):**

మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు పులసరి బాలకృష్ణ మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఆ కుటుంబాన్ని పరామర్శించి నివాళులర్పించారు.. అనంతరం వారు మాట్లాడుతూ.. ఆ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్, సర్పంచులు మహేశ్వరం మల్లికార్జున్, గాడుదుల లింగరాజు యాదవ్, చురుకంటి లావణ్య, మధుసూదన్ రెడ్డి, జటంగి సరితకృష్ణ, గాజుల తిరుమల్ రావు, చూడి లింగారెడ్డి, ఉప్పుల వీరు యాదవ్, సంగినేని సురేందర్, గోవర్ధన్, మొగుళ్ళ వెంకన్న, బత్తుల విద్యాసాగర్, బత్తుల విజయ్, ఏనిగ కరుణాకర్ రెడ్డి, బాబురావు నరేష్, లింగయ్య, సత్తిరెడ్డి, రవీందర్, గణేష్ తదితరులు నివాళులర్పించారు..



# మోడల్ స్కూల్ విద్యార్థుల కాలినడక ఏ 12 కిలోమీటర్ల దూరం

## - విద్యార్థుల భద్రతపై తల్లిదండ్రుల ఆందోళన

## బస్సు రాక సుమారు వందమంది విద్యార్థులు చదువుకు దూరం

**గుండాల, సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి) :**

గుండాల మోడల్ స్కూల్ విద్యార్థులు రవాణా సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారం రోజులుగా పాఠశాల బస్సు రాకపోవడంతో బండ కొత్తపెల్లి, వస్తా కొండూరు, పెద్ద పడిశాల, తురకల షాపురం గ్రామాలకు చెందిన సుమారు 100 మంది విద్యార్థులు 12 కిలోమీటర్ల దూరం కాలినడకన ప్రయాణించి చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇంత దూరం విద్యార్థులు నడవలేక చదువుకు దూరం అవుతున్నారు. పాఠశాల వదిలిన తర్వాత దారిలో దొరికిన వాహనాలను ఆపి వాటిపై ప్రయాణిస్తూ విద్యార్థులు తమ గమ్యస్థానాలకు చేరుకుంటున్న దృశ్యాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా దారిపై కాలినడకన ప్రయాణించడం వల్ల వారి భద్రతపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పాఠశాల రవాణా సౌకర్యాన్ని వెంటనే పునరుద్ధరించాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యకు త్వరితగరిన పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.





# అద్దె బకాయి చెల్లించడం లేదని ఈఎస్ఐ ఆసుపత్రికి తాళం

## 29లోగా చెల్లించకుంటే శాశ్వతంగా మూత వేస్తానంటున్న యజమాని

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 25, (ప్రజాజ్యోతి):**

మిర్యాలగూడ పట్టణం లోనిభాగ్యలక్ష్మి కాంప్లెక్స్ లో నడుస్తున్న ఈఎస్ఐ ఆసుపత్రి (డిస్పెన్సరీ) 18 నెలల కిరాయి ఇవ్వకపోవడంతో యజమాని కర్నాటి కృష్ణ శుక్రవారం ఆసుపత్రి భవనానికి తాళాలు వేశారు.దీంతో ఆస్పత్రికి వచ్చిన రోగులు ఆరుబయట ఎదురు చూడాల్సిన పరిస్థితి ఉంది.ఈ సందర్భంగా విలేకరులతో ఇంటి యాజమాని కృష్ణ మాట్లాడుతూ ఈఎస్ఐ ఆసుపత్రి భవనానికి 18 నెలల అద్దె,కరెంటు బిల్లులతో కలిపి 15 లక్షల రూపాయల వరకు రావాల్సి ఉందన్నారు.పలుసార్లు ఈఎస్ఐ ఉన్నత అధికారులకు కిరాయి విషయంలో అడగడం జరిగిందన్నారు. ఎన్నిసార్లు అడిగినా అధికారులు స్పందించ కపోవడంతో నోటీసులు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. అయినాస్పందించకపోవడంతో శుక్రవారం భవనానికి తాళాలు వేశామన్నారు. రోగులు ఇబ్బందులు పడుతున్నందున మానవతా దృక్పథంతో ఈనెల 29 వరకు ఆసుపత్రి భవనానికి చెల్లించవలసిన కిరాయి బకాయిలు కోసం గడువు ఇస్తున్నాని, ఈ లోగా చెల్లించని పక్షంలో ఈ నెల 30 నుంచి శాశ్వతంగా భవనానికి తాళాలు వేస్తామనిహెచ్చరించారు. ఈ విషయంపై ఈఎస్ఐ ఆసుపత్రి డాక్టర్ నాగేందర్ మాట్లాడుతూ ఆస్పత్రి భవనం కిరాయి చెల్లించవలసి ఉందని అధికారులకు సమాచారం అందించామని, మంజూరు కాగానే ఆస్పత్రి బిల్డింగ్ కిరాయి చెల్లిస్తామని తెలిపారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ భవనాలలో నడుస్తున్న ప్రభుత్వకార్యాలయాలకు కిరాయిచెల్లించమని, వెంటనే ఖాళీ చేసి ప్రభుత్వ భవనాలలోకి వెళ్లాలని ఆదేశాలు ఇచ్చారన్నారు.ఈఎస్ఐ ఆసుపత్రికి కావలసిన సౌకర్యాలతో కూడిన ప్రభుత్వ భవనం లభించకపోవడంతో ఈ విషయాన్ని ఈఎస్ఐ ఉన్నత అధికారులకు తెలియజేసి, ప్రైవేట్ భవనంలోనే ఆసుపత్రి కార్యకలాపాలునడపవలసి వస్తుందన్నారు. సుమారు 45 వేల మంది కార్మికులు ఈఎస్ఐ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు పొందుతున్నారని, ప్రతిరోజు 100 నుంచి 200 మంది రోగులు వైద్యసేవ కోసం వస్తుంటారని డాక్టర్ నాగేందర్ తెలిపారు. 18 నెలల నుంచిబకాయిలు ఉన్న మాట వాస్తవమే నని, ఈ




విషయాన్ని ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరింప చేసేందుకు చర్యలు తీసుకుంటాననితెలిపారు.పలుసార్లు ఉన్నతాధికారులకుతెలియజేసినస్పందించకపోవడంతో అందుకు నిరసిస్తూ ఈఎస్ఐ అధికారులకు కిరాయి చెల్లించాలని నోటీస్ కూడా ఇవ్వడం జరిగిందని యజమాని కర్నాటి కృష్ణ విలేకరులకు తెలిపారు. కరెంట్ బిల్లులు 1,75,000 రూపాయలతో పాటు డిస్పెన్సరీ కిరాయి 15 లక్షల వరకు రావాల్సి ఉందన్నారు. ఈ విషయంపై ఈఎస్ఐ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ నాగేందర్ మాట్లాడుతూ కిరాయి బకాయి విషయంలో తమ ఉన్నత అధికారులకు సమాచారం ఇవ్వడం జరిగిందని తెలిపారు. డిస్పెన్సరీ కింద వివిధ సంస్థలు, పరిశ్రమలలో పని చేసే 45 వేల మంది కార్మికులకు వైద్య సేవలు అందుతున్నాయని, ప్రతిరోజు 100 నుంచి 200 మంది రోగులు మెరుగైన వైద్య సేవలు పొందుతున్నారని, ఇదిలా ఉండగా ప్రభుత్వ కార్యాలయాలు ప్రైవేట్ లో భవనాలలో నిర్వహించరాదని అధికారుల ఆదేశాలున్న దృష్ట్యా ఈఎస్ఐ డిస్పెన్సరీకి సరైన సదుపాయాలతో ప్రభుత్వ భవనం లభించకపోవడంతో ఖాళీ చేయలేదని అందుకు కిరాయి బకాయిలు ఉన్నాయని ఈ విషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు.

# చట్టాలు కాగితాల మీద కాదు..పక్కాగా అమలు కావాలి..!

## మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

### - ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 25, (ప్రజాజ్యోతి): 3**

మిర్యాలగూడ ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మహిళలు, బాలికలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ లు మాట్లాడుతూ 80 ఏళ్ల స్వాతంత్రం భారతదేశంలో రోజురోజుకూ మహిళలకు రక్షణ కరువవుతోందని అన్నారు. మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు ఉన్నప్పటికీ అవి కేవలం కాగితాలకే పరిమితమవుతున్న పరిస్థితి దేశంలో కనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై దాడులు రోజురోజుకూ పెరుగు తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా రక్షణ చట్టాలను పకడ్బందీగా అమలు చేయడంలో విఫలమవుతున్నాయని విమర్శించారు. దేశంలో ప్రతిరోజూ ఏదో ఒక చోట మహిళలు, బాలికలపై దాడులు జరుగుతున్నాయని, ఇటువంటి ఘటనలు జరుగుతున్న ప్రభుత్వాలు మరింత కఠినమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల బీహార్‌లో మైనర్ బాలికపై జరిగిన దాడి, ఢిల్లీలో మైనర్ బాలికపై జరిగిన అత్యాచారం, హత్య ఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. రాష్ట్రంలోని గోదావరి ఖనిలో మహిళపై జరిగిన హత్య ఘటన కలవరపరచిందన్నారు. గత కొంతకాలంగా మహిళలు, బాలికలపై వరుసగా దాడులు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వాలు వాటిని అరికట్టేందుకు సమర్థవంత చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బేటీ బచావో బేటీ పడావో నినాదం కేవలం ప్రచారానికే పరిమితం కాకుండా, మహిళలు, బాలికలకు భద్రత కల్పించేలా ఆచరణలో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలపై నేరాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, మహిళా రక్షణ చట్టాలపై క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించేలా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలన్నారు. మహిళలకు, బాలికలకు భద్రత కల్పించే వరకు ఎస్ఎఫ్ఐ నిరంతరం



పోరాటంకొనసాగిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు మూడవత్ జగన్ నాయక్, రెమడాల లోహి, గంగోత్రి, సమీర్ బన్ని, కల్పన, రాధిక, కళ్యాణి, మంజుల, కళ్యాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## రీ సర్వేతో భూములపై స్పష్టత

### రీ-సర్వేపై అవగాహన సదస్సులో ఎమ్మెల్సీ శంకర్ నాయక్

**మిర్యాలగూడ,సెప్టెంబర్ 25, (ప్రజాజ్యోతి):**

రీసర్వే తో భూములపై స్పష్టత వస్తుందని, భూముల రీ-సర్వే ప్రక్రియపై రైతులు, ప్రజలకు అవగాహన కలిగి ఉండాలని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలంగోగువారిగూడెం గ్రామంలో రీ సర్వే ప్రారంభించిన సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూముల రీ సర్వే ద్వారా భూ రికార్డులనుపకడ్బందీగా రూపొందించడంతో పాటు,భూయజమానులకు స్పష్టమైనహక్కులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడు తోందన్నారు. రీ సర్వే ప్రక్రియపై రైతులకు, ప్రజలకు ఉన్న సందేహాలనుఅధికారులు నివృత్తి చేయాలని సూచిం చారు. భూ రికార్డుల విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించు కోవాలని ఎమ్మెల్సీ సూచించారు. భూముల రీ సర్వే వల్ల భూ యజ మానులకు స్పష్టత ఏర్పడుతుందని ఆర్డీఓఎస్.రమణారెడ్డి అన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ పి.శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ టి. రామకృష్ణ,అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




# అధికారం మీదే... దమ్ముంటే నిరూపించు...!

### - పసలేని ఆరోపణలు చేయడం సరికాదు
### - 2కోట్లు, ఉచిత యూరియా అంటూ మాయ చేసింది నువ్వే
### - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ ఆరోపణలపై బీఆర్ఎస్ నాయకుల ఫైర్

**మిర్యాలగూడ,సెప్టెంబర్ 25, (ప్రజాజ్యోతి):**

మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆయన కుటుంబ సభ్యులపై మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పదే పదే పసలేని ఆరోపణలు చేస్తున్నారని, ప్రభుత్వంలో ఉన్నందున ఆరోపణలు నిజమైతే దమ్ముంటే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిసిఎంఎస్ స జిల్లా మాజీ వైస్ చైర్మన్, దుర్గంపూడి నారాయణరెడ్డి, బిఆర్ఎస్ దామరచర్ల మండల పార్టీ నాయకులు కుందూరు వీరకోటిరెడ్డి, ఎండి యూసుఫ్ లు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారంమిర్యాలగూడ పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ భాస్కర్ రావు కుటుంబసభ్యులకు వెంగమాంబ క్రషర్ ఉందని,ఇదివ్యాపారమని రాజకీయాలకు లింకు పెట్టడమేంటని ప్రశ్నించారు.రాజకీయాలు చేసేవారందరు వ్యాపారం చేస్తున్నారని, బీఎల్ఆర్ కూడా వ్యాపారంచేస్తున్నారన్నారు. ఆ క్రషర్ కూడా కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బీఎల్ఆర్ అధికార బలంతో మూసివేయించారని, జిల్లాలో ఎక్కడ లేని విధంగా అత్యధిక ట్యాక్స్ రూ.12కోట్లు చెల్లించిన ఏకైక క్రషర్ వెంగమాంబ క్రషర్స్ మాత్రమేనన్నారు. యాదాద్రి పవర్ ప్లాంట్ లో రూ.700కోట్లు అక్రమాలు జరిగాయని బీఎల్ఆర్ఆరోపిస్తున్నారని, దమ్ముంటే దీనిపై విచారణ చేపట్టి నిగ్గు తేల్చాలన్నారు. లేని పరిస్థితుల్లో ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే ప్రజల చేతిలోఅబాసుపాలుకావడం తథ్యమన్నారు. వీర్లపాలెంలో వైటీపీఎస్ పెట్టడం సరికాదని బీఎల్ఆర్ అంటున్నారని, ఇక్కడ రైల్వే వసతి, నీటి వసతి, 4వేల ఎకరాలకు పైగా ప్రభుత్వ భూములు లభ్యత ఉన్నందునే ప్రభుత్వ ఉన్నతాధికారుల కమిటీ ఆనాటి ప్రభుత్వపాలకులు ఇక్కడ ప్లాంట్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ నుంచి బొగ్గు తీసుకెళ్లి విజయవాడకు థర్మల్ పవర్ తయారు చేయిస్తుందని ఇది ఎవరి స్వార్థం కోసం అక్కడ పెట్టారో దమ్ముంటే



తేల్చాలని డిమాండ్ చేశారు. పవర్ ప్లాంట్ లో భూములు కోల్పోయిన వారందరికి ఇండ్లు, భూపరిహారం, జాబ్ కార్డులు,బీఆర్ఎస్ హయాంలోనే ఇవ్వడం జరిగిందన్నారు. జాబ్ కార్డులు ఉన్నవారినే కాంగ్రెస్ ప్రభుత్వం రిక్రూట్మెంట్ చేసిందని వివరించారు. బీఎల్ఆర్ ఎంతో ఆర్భాటంగా కుటుంబంతో కలిసి ముఖ్యమంత్రి దగ్గరికి వెళ్లి రూ.2కోట్ల చెక్కు అందించి నియోజకవర్గంలోని రైతులందరికి ఉచితంగా యూరియా బస్తాలు అందిస్తామని మాయ హామి ఎక్కడికి పోయిందనిప్రశ్నించారు. ఇది రైతులను మోసం చేయడమేనని, దీనికి బీఎల్ఆర్ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. నీకు, నీ ప్రభుత్వానికి చేతనైతే రైతులకు సాగునీరు, 24గంటల ఉచిత విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు . దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాల పరిధిలో బీఆర్ఎస్ హయాంలో మంజూరు చేసిన 4 లిఫ్టులను ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లయినా తట్టెడు మట్టి కూడా తీయలేదని విమర్శించారు. బీఎల్ఆర్ పదవిలోకి వచ్చిన నాటి నుంచి ఆర్భాటం తప్ప ఎటువంటి అభివృద్ధి జరగలేదనిఆరోపించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు హాతీరాం, సోము సైదిరెడ్డి, వినోద్ నాయక్,పాచ్చునాయక్, అశోక్, బైరం సంపత్, కొండారపు నాగేశ్వర్ రావు, శ్రీనివాస్, ఎండి షోయబ్ తదితరులు ఉన్నారు.

# దీపకుంటలో ఘనంగా గణేష్ నిమజ్జన శోభాయాత్ర..

## - భక్తిశ్రద్ధలతో డప్పుచప్పుళ్లు, కోలాటాలతో హోరెత్తిన శోభాయాత్ర..

## - శోభయాత్రలో పాల్గొన్న.. గ్రామ ఉపసర్పంచ్ తెగమళ్ల నరేష్, బోగరి రామకృష్ణ.



నల్గొండ సెప్టెంబర్ 25,(ప్రజా జ్యోతి):





నల్లగొండ మండలం దీపకుంట గ్రామంలో ఈరోజు గ్రామ ఉప సర్పంచ్ తెలుగమల్ల నరేష్ మరియు బొగరి రానకృష్ణ కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా జనరల్ సెక్రెటరీ, కమిటీ సభ్యులు అందరూ కలిసి గణేష్ నిమజ్జన శోభాయాత్రను శుక్రవారం భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని గణేష్ మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శోభాయాత్రను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. మేళతాళాలు, డప్పుచప్పుళ్లు, భజనలు, కోలాటాలు, నృత్యాలతో శోభాయాత్ర సందడిగా సాగింది. యువత ఉత్సాహంగా పాల్గొనడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. భక్తులు గణపతి నామస్మరణ చేస్తూ, నృత్యాలు చేస్తూ స్వామివారి విగ్రహాన్ని శోభాయాత్రగా నిమజ్జన స్థలానికి తరలించారు. శోభాయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు యువత కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు సమన్వయంతో ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో బోగారి రామకృష్ణ జంగిలి శీను, నామ శ్రీను, బోగరి విజయ్, నామ వెంకన్న, పెరమళ్ళ మధు, నామ వెంకటేశం సరిపల్లి దాసు, యనమల్ల శేఖర్ బోగిరి నవీన్, వల్కి యోగేష్, చింతపల్లి ప్రకాష్, గోలి సతీష్ మాదరి సాయి , తెలుగు మల్ల అనిల్, మాదరి నిఖిల్ గోలి నాగరాజు, తెలుగమల తరుణ్, పల్కి శశిధర్, భాను ప్రసాద్ ల తో పాటు గ్రామ పెద్దలు, యువత కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద తదితరులు సంఖ్యలో పాల్గొన్నారు.

# నేతన్న భరోసా, త్రిఫ్ట్‌పై త్వరలో తీపి కబురు

## - చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు

భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):

నేతన్న భరోసా, త్రిఫ్ట్ పథకం నిధుల కోసం ఎదురుచూస్తున్న చేనేత కార్మికులకు త్వరలో తీపి కబురు అందనుందని చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు తెలిపారు. ప్రభుత్వం నిధులు జమ చేయకపోవడంతో కార్మికులు ఆందోళన చెందుతున్న విషయాన్ని చేనేత రాష్ట్ర నాయకులు ఎమ్మెల్యే, మంత్రి దృష్టికి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగ వారు సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చినట్లు అంకం పాండు తెలిపారు. వచ్చే నెలలో నిధుల విషయంలో శుభవార్త వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు భారత భూషణ్, ప్రధాన కార్యదర్శి బొమ్మ హరిశంకర్, కోశాధికారి రుద్ర సూర్యప్రకాశ్, సహాయ కార్యదర్శి బిట్ల గణేష్, డైరెక్టర్లు పొట్టబతిని వేణు, కటికం శ్యామ్‌సుందర్, భాస్కర్, శివరాజ్, గుండు రాజేశ్వరి, గుర్రం హేమలత తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా గణనాథుని శోభాయాత్ర

నూతనకల్.. సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):

మండల కేంద్రంలోని శ్రీ గణేష్ యూత్ చింత బజార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని శోభాయాత్ర శుక్రవారం భక్తిశ్రద్ధలతో గణనాథుని విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి ప్రధాన వీధుల మీదుగా శోభయాత్ర చేపట్టారు యువత భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుని నామస్మరణాలతో సందడి చేశారు భక్తి గీతాలు డప్పు వాయిద్యాలు నడుమ శోభాయాత్ర ఘనంగా కొనసాగింది ఈ కార్యక్రమంలో శ్రీ గణేష్ యూత్ చింత బజార్ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# యువజన కాంగ్రెస్ ను బలోపేతం చేయాలి..!

## నియోజకవర్గ స్థాయి సమీక్షలో శ్యాంచరణ్ రెడ్డి, ప్రమోద్ రెడ్డి

మిర్యాలగూడ,సెప్టెంబర్ 25 , (ప్రజాజ్యోతి):




యువజన కాంగ్రెస్ ను మరింత బలోపేతం చేయాలని నల్గొండ యువజన కాంగ్రెస్ ఇన్‌చార్జ్ గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి,అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి లు కోరారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయం రాజీవ్ భవన్ లో నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ అజహరుద్దీన్ ఆధ్వర్యంలో జరిగిన యువజన కాంగ్రెస్ సమీక్షా సమావేశంలో యువజన కాంగ్రెస్ కార్యకలాపాలు, పార్టీ బలోపేతం, యువతను మరింతగాభాగస్వామ్యం చేయడం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో మరింత విస్తృతంగానిర్వహించాలని నాయకులకు సూచించారు. సమావేశంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు, మండల అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జై గణేశ్ నినాదాలతో దద్దరిల్లిన టెంపుల్ సిటీ.. డప్పుల దరువులతో వినాయకుడు నిమజ్జనం

**గుండాల, సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి)**



గుండాల మండల కేంద్రంలోని ఎంపీడీవో ఎంఆర్ఓ కార్యాలయం ముందు టెంపుల్ సిటీలో వినాయకుడి శోభాయాత్ర భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా సాగింది. గణనాథుడిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించిన అనంతరం లడ్డువేలం ఉ ట్లు కొట్టే కార్యక్రమం కార్యక్రమం కనుల పండుగ జరిగింది. ఈ సందర్భంగా 49 రూపాయల కూపను పెట్టి వారి వారి కుటుంబంలో ఉన్న చిన్నారుల పేరుమీద కూపన్లు తీసిన వారికి కూపన్ లో లడ్డు దక్కే విధంగా ఏర్పాటు చేశారు మహిళలు యువకులు గ్రామస్తులు పాల్గొని అంగరంగ వైభవంగా నిర్వహించారు ప్రారంభమైన శోభాయాత్రకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. డప్పుల మోతలు, భక్తి గీతాలు, జై గణేశ్ నినాదాలతో టెంపుల్ సిటీ వీధులు మార్మోగాయి. యువత ఉత్సాహంగా పాల్గొనగా.. మహిళలు, చిన్నారులు భక్తిశ్రద్ధలతో గణపయ్యకు వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో గిరికత్తుల శీను, కుంచాల అంజిరెడ్డి ,ఆవుల సురేందర్,సుధగాని బాలకృష్ణ,ఆవుల శీను,సుధగాని యాదగిరి,ఆవుల చంద్రయ్య,ఆవుల సాయితేజ, ఆవుల శివకుమార్, బొల్లం శ్రీహరి, భిక్షం, రాసుకుచ్చల లక్ష్మినారాయణ, బొల్లం రాజు, దాసి సోమన్న, ఆవుల శీనువాస్, ఆవుల సదానందం, ఆవుల శీను,తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

## ప్రభుత్వ పథకాల లబ్ధికి రైతులు నమోదు చేసుకోవాలి

**నల్లగొండ, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి ప్రతినిధి):**



నకిరేకల్ : ఫార్మర్ రిజిస్ట్రీ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 22 నుంచి 30వ తేదీ వరకు అన్ని రెవెన్యూ గ్రామాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తోందని పాలెం క్లస్టర్ ఏఈఓ అమరాజు లింగయ్య తెలిపారు. 2026 ఆగస్టు 13వ తేదీ వరకు రిజిస్ట్రేషన్లు పూర్తిచేసుకున్న పట్టాదారు పాస్‌బుక్ ఉన్న రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాలని సూచించారు. ఇందులో భాగంగా శుక్రవారం ఓగోడు గ్రామంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవడం ద్వారా ఎఫ్ఎఫ్ఎస్ యాప్ ద్వారా ఎరువులు కొనుగోలు చేయడంతో పాటు బ్యాంకుల నుంచి రుణాలు పొందేందుకు, ప్రభుత్వం అమలు చేసే వివిధ రైతు సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీలో తమ వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఓగోడు గ్రామ సర్పంచ్ పల్లెబోయిన లెనిన్ బాబు, మాజీ ఎంపీటీసీ లోడే సాగర్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ మాధ ఎల్లేష్ గౌడ్, ఆవుల సురేష్, అబ్బగోని మహేష్, పల్లెబోయిన కృష్ణ, అబ్బగోని సైదులు, భూపతి ఉదయ్, శ్రీరాముల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం మహాదానం

## - మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి

**హాలియా,సెప్టెంబర్25(ప్రజా జ్యోతి)**



అన్ని దానాలలోకెల్లా అన్నదానం మహాదానమని హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అన్నారు.శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని





12వ వార్డు భీమ్ సేనా యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ యువత ఆధ్యాత్మికత కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం ఆనందదాయకమన్నారు. ఆధ్యాత్మికత భావంతో మానసిక శక్తి సిద్ధించడంతోపాటు సేవా దృక్పథం అలవాటుతుందని అన్నారు.వినాయక చవితి నవరాత్రులు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూ క్షేమం కోసం పూజలు అన్నదానాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. భక్తులకు స్వయంగా అన్న ప్రసాదం వడ్డించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సలహాదారుడు ఎడవల్లి రంజిత్ భీమ్ సేనా యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సొంతూర్లో మొక్కలు నాటిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 25, (ప్రజాజ్యోతి):**

దామరచర్ల మండలంలోని తన స్వంత గ్రామమైన కేతావత్ తండాలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ శుక్రవారం మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలో మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. పచ్చదనం పెంపొందించడంతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకర వాతావరణాన్ని అందించేందుకు మొక్కల పెంపకం ఎంతో అవసరమని ఎమ్మెల్సీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలు, చలపతిరావు, హనుమంతు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# అప్పారెడ్డిపల్లిలో ఘనంగా గణేశుని నిమజ్జనం

## - గల్లి గ్యాంగ్ ఆధ్వర్యంలో

## అంగరంగ వైభవంగా వేడుకలు

**వలిగొండ సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి న్యూస్):**

మండల పరిధిలోని అప్పారెడ్డిపల్లి గ్రామంలో గల్లి గ్యాంగ్ ఆధ్వర్యంలో గణేశుని నిమజ్జన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం గణనాథుడి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లారు. యువత, భక్తులు ఉత్సాహంగా పాల్గొని భక్తి నినాదాలతో సందడి చేశారు. అనంతరం గణనాథుడిని భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో గల్లి గ్యాంగ్ సభ్యులు, యువత, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# సమస్యలు లేని నియోజకవర్గంగా నకిరేకల్ ను తీర్చిదిద్దుతాం

# అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేస్తాం

## - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం







**నల్లగొండ, సెప్టెంబర్ 25,(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

సమస్యల లేని నియోజకవర్గంగా నకిరేకల్ ను తీర్చిదిద్దుతామని, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేస్తామని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం నకిరేకల్ లోని వినాయక బంకేట్ హాల్లో జిల్లా అధికారులతో నిర్వహించిన నకిరేకల్ నియోజకవర్గ స్థాయి అభివృద్ధి,సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వం వెయ్యి రోజులలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదన్నారు. ముఖ్యంగా 6 గ్యారంటీలు మొదలు కొని సన్న బియ్యం, స్మార్ట్ రేషన్ కార్డులు ఇస్తున్నదని, విద్య , వైద్యంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించినట్లు తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గంలో పురోగతిలో ఉన్న అభివృద్ధికార్యక్రమాలన్నింటిని వేగవంతం చేయాలని,మొదలుపెట్టని పనులను తక్షణమే మొదలు పెట్టాలని, మంజూరు కావాల్సిన వాటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని కోరారు. జిల్లా అధికారులు ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రభుత్వ ఆదేశాలను ఒక చాలెంజిగా తీసుకొని ప్రత్యేక విజన్ తో క్షేత్రస్థాయికి తీసుకువెళ్లాలని, దీని ద్వారాప్రభుత్వంతోపాటు, అధికారులకు మంచి పేరు వస్తుందన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి పని చేస్తే ప్రజల సమస్యలను సులువుగా తీర్చవచ్చని అన్నారు. అధికారులు ఆయా శాఖల వారీగా ప్రజలకు అవసరమున్న పనులను, వారి సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేయాలని, రాష్ట్రస్థాయి నుండి నిధులు తీసుకువచ్చి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసే బాధ్యత తనదని అన్నారు.ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ రహదారులకు సంబంధించి పురోగతిలో ఉన్న రోడ్లను వేగవంతం చేయాలని, రామన్నపేట-అమ్మనబోలు రోడ్డు కు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి వేగవంతం చేయాలని ,తక్కిన రోడ్లను పూర్తి చేయడం, మంజూరు కావలసిన రహదారులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పురోగతిలో ఉన్న, దెబ్బతిన్న రోడ్లు, మంజూరు కావాల్సిన రోడ్ల వివరాలను సమర్పించాలని ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను కోరారు. అలాగే అంగన్వాడి భవనాలు, గ్రామ సమాఖ్య భవనాలు కూడా వేగవంతం చేయాలన్నారు. గ్రామాలలో గుంతలు పడి పూర్తిగా దెబ్బతిన్న రహదారుల ను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పెండింగ్లో ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టుల న్నింటిని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఆసిఫ్ నగర్ కెనాల్ కు మరమ్మతులు చేపట్టాలని, ఐటిపాముల, పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి కాల్వలను వేగవంతం చేయాలన్నారు.ఎల్ నినో దృష్ట్యా ఇరిగేషన్ శాఖ ద్వారా ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని వారబందీ ప్రకారం ఇవ్వాలని కోరారు.నకిరేకల్ నియోజకవర్గానికి జేఎన్టీయు ఇంజనీరింగ్ కళాశాల బ్రాంచ్ ను తీసుకువచ్చే ఆలోచన ఉందని, అందువల్ల 696 సర్వే నంబర్లో ఉన్న 90 ఎకరాల భూమిని అప్పగించేలా చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారులతో కోరారు. అలాగే బొల్లారంలో ఉన్న 300 ఎకరాల ప్రభుత్వ భూమిని సంరక్షించే చర్యలుతీసుకోవాలన్నారు.నకిరేకల్ లో బస్టాండు, పోలీస్ స్టేషన్ మార్పుకుసంబంధించిన అనుమతిని తక్షణమే మంజూరు చేయాలని అన్నారు.గ్రామాలలో ప్రజలు తాగునీటికి ఇబ్బంది లేకుండా మండలాల వారిగా తాగునీటికి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించి, భూగర్భ జలాలు ఎక్కువగా వినియోగిస్తున్న గ్రామాలలో మిషన్ భగీరథ ద్వారా బల్క్ నీటి సరఫరా ఎక్కువ చేసేలా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. చెరువుగట్టు,ఐటిపాముల ప్రాంతాలలో గాంజా వినియోగం ఎక్కువగా ఉందని వార్తలు వస్తున్న నేపథ్యంలో అక్కడ ప్రత్యేక టీం లు ఏర్పాటు చేసి గంజాను అరికట్టేందుకు పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని, నకరేకల్ లో పెట్రోలింగ్ పెంచాలని నల్గొండ డిఎస్పి నిఆదేశించారు .నకిరేకల్ లోనూతనంగా ప్రారంభించుకున్న 100 పడకల ఆసుపత్రిలో సౌకర్యాలు అన్నింటిని కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని, ఇందుకు అవసరమైన అంచనాలురూపొందించి సమర్పించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో కోరారు.మంజూరైన సబ్స్టేషన్ల భూసేకరణను వేగవంతం చేయాలని ట్రాన్స్కో సూపరిండెంట్ ఇంజనీర్ తో కోరారు. ఎక్కడైనా లూస్ వైర్లు ఉన్నా, విద్యుత్తు కనెక్షన్ల కోసం డిడీలు కట్టిన వారికి తక్షణమే కనెక్షన్లు మంజూరు చేయాలని అన్నారు.ఎల్ ని నోను దృష్టిలో ఉంచుకొని పశుసంవర్ధక శాఖ ద్వారా పాడి రైతులనుప్రోత్సహించాలని, పాడి ద్వారా చిన్న , సన్న కారు రైతులు ఎక్కువ లాభపడే విధంగా చర్యలు తీసుకోవా లన్నారు. వ్యవసాయానికి సంబంధించి మండల స్థాయిలో తక్షణమే ఆత్మ కమిటీలు ఏర్పాటుచేయాలన్నారు.అధికారులు, ప్రజా ప్రతినిధులు స్నేహపూర్వక వాతావరణం లో ప్రజలకు సేవలు అందించాలని, ప్రజలు, గ్రామాలు, ప్రాంతాలు బాగుండాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ అధికారులుసమన్వయంతో నకిరేకల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల పూర్తికి చర్యలు తీసుకోవాలని,ముఖ్యంగా ఇంజనీరింగ్ శాఖలు, ఇరిగేషన్, రెవిన్యూ శాఖకు సంబంధించిన అధికారులు వారి పనుల పురోగతిని ఎప్పటికప్పుడు ప్రభుత్వ విప్ కు తెలియజేయడమే కాకుండా, పనులలో వేగం ఉండేలా చూడాలని అన్నారు.స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గంలో పురోగతిలో ఉన్న పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని, ఇంకా మొదలుపెట్టని వాటిని మొదలుపెట్టాలని, రాబోయే రోజుల్లో తాగునీటి సమస్య రాకుండా చూడాలని, నియోజకవర్గంలో ప్రతిపాదిత పనులు, పథకాలన్నీటిని సమర్ధవంతంగా అమలు చేయాలని కోరారు .ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు వారి శాఖకు సంబంధించి చేపట్టిన సమీక్షలో వారి శాఖకు సంబంధించిన పనులు, పథకాల వివరాలను తెలియజేశారు.కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ రజిత శ్రీనివాస్, చిట్యాల మున్సిపల్ చైర్మన్ పందిరి శ్వేత, నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మంజుల , జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు, సింగిల్ విండో చైర్మన్లు, ఇతర ప్రజాప్రతినిధులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు .

# గర్భిణీలు ,బాలింతలు పోషకాహారం అందించాలిఃఐసిడిఎస్ సూపర్వైజర్ సైదాభేగం

**నిడమనూరు, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి)ః**







గర్భిణీలు బాలింతలు పోషకాహారం తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సైదాభేగం అన్నారు. శుక్రవారం నల్ల గొండ జిల్లా నిడమానూరు మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రం- 1సెంటర్లో సూపర్వైజర్ సైదాభేగం ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తుకు మొదటి 1000 రోజులు చాలా కీలకమని అన్నారు. గర్భం దాల్చినప్పటి నుండి రెండు సంవత్సరాల వరకు సరైన పోషకాహారం అందిస్తే పిల్లలు ఆరోగ్యంగా తెలివిగా ఎదుగుతారని అన్నారు. రక్తహీనతను నివారించడానికి ఆకుకూరలు పండ్లు పప్పు దినుసులు తీసుకోవాలని చెప్పారు. గర్భిణీలు బాలింతలు చిన్నారుల తల్లిదండ్రులు ప్రతి ఒక్కరూ అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న బాలవర్ధక ఆహారం గుడ్లు పాలు ప్రతి ఒక్కరు చదివినియోగం చేసుకోవాలని అన్నారు ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రాజేశ్వరి, వహీదా, ఝాన్సీ, అలివేలు, పద్మ, తల్లులు, గ్రామస్తులు , తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి వ్యవసాయ ఉత్పత్తి ద్వారా రైతుకు అధిక ఆదాయం వచ్చేలా

# అధికారులు చర్యలు తీసుకోవాలి...!

## -నెల రోజుల్లో ఫార్మర్ ఐడీలు పూర్తి చేయాలి- గోదాముల సామర్థ్యం పెంచాలి

## - రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ ,సహకార శాఖల కార్యదర్శి కె . సురేంద్రమోహన్

**నల్లగొండ, సెప్టెంబర్ 25,( ప్రజాజ్యోతి ప్రతినిధి ):**

ప్రతి వ్యవసాయ ఉత్పత్తి ద్వారా రైతుకు అధిక ఆదాయం వచ్చేలా అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,సహకార శాఖల కార్యదర్శి కె. సురేంద్రమోహన్ అన్నారు. శుక్రవారం ఆయన నల్గొండ జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.రైతులు సబ్సిడీ పథకాలు పొందేందుకు కేంద్ర ప్రభుత్వం ఫార్మర్స్ ఐడి ఖచ్చితం చేసినందున యుద్ధ ప్రాతిపదికన నెల రోజులలో ఫార్మర్స్ ఐడిని పూర్తిచేయాలని ఆదేశించారు. సబ్సిడీపై అందించే ఎరువులు ఎట్టి పరిస్థితుల్లో పక్కదారి పట్టరాదని, ఒకవేళ ఎవరైనా ఎరువులను పక్కదారి పట్టిస్తే అలాంటి వారిని గుర్తించి అరెస్టు చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఇతర గోదాముల సామర్థ్యాన్ని పెంచాలని,రైతులందరికీ కిసాన్ క్రెడిట్ కార్డులు ఇప్పించాలని, ఎల్ నినో పరిస్థితుల వల్ల ప్రపంచ వ్యాప్తంగా వ్యవసాయ ఉత్పత్తులకు మంచి ధర వచ్చే అవకాశాలు ఉన్నాయని, అందువల్ల రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర, బోనస్ లకు మించి బయట ఎక్కువ ధర వచ్చేలా ఉంటే ప్రత్యేకించి రైతు ఉత్పాదక సంస్థల ద్వారా వారికి మరింత ఆదాయం వచ్చేలా చర్యలుతీసుకోవాలన్నారు. ఇందుకుగాను రైతు ఉత్పాదక సంస్థలను ప్రోత్సహించాలని, ఈ విషయంలో జిల్లాలో ఉన్న రైతు ఉత్పాదక సంస్థలతో తక్షణమే సమావేశాన్ని నిర్వహించాలని, రాష్ట్రంలో 80 ఎఫ్ పి ఓ లు ఉండగా, 3120 కోట్ల ఎగుమతి వ్యాపారాలు నిర్వహిస్తున్నాయని, దాన్ని 5000 కోట్లకు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు.ఎఫ్ పి ఓ లు ఉత్పత్తులను కొనడం, అమ్మడమేకాకుండా, నిలువ ఉంచుకోవడం , ప్రాసెసింగ్, ఎగుమతి స్థాయికి వెళ్ళినప్పుడే మధ్య దళారీల బెడద తగ్గిపోయి వచ్చిన లాభాలు రైతులకు చేరుతాయన్నారు. అందువలన ప్రతి పంటకు ఎపిఓ కు అనుసంధానం చేయడంపై దృష్టి సారించాలన్నారు. జిల్లాలో



ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను ఎఫ్ పి ఓ లు గా తీర్చిదిద్దాలని, స్వయం సహాయక మహిళా సంఘాలు అన్ని పనులు నిర్వర్తించినట్లే రెండేళ్లలో మహిళా సంఘాల మాదిరిగానే అన్ని సంస్థలు పేరు సంపాదించాలని చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా 55 శాతం డిజిటల్ క్రాఫ్ సర్వే పూర్తయిందని,నల్గొండ జిల్లాలో 62 శాతం డిజిటల్ సర్వే పూర్తయిందని,మిగినది కూడా తక్షణమే పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించాలని, అలాగే ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, భవిష్యత్తులో ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం వైపు వెళ్తున్నారని, అలాగేవినియోగదారులు కూడా ఎంత దరైన వెచ్చించి ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు కొనుగోలు చేసే అవకాశం ఉందన్నారు. బయో రీసోర్స్ సెంటర్లను చురుకుగా పనిచేసేలా చూడాలని, ప్రకృతి వ్యవసాయం వల్ల భూమి ఆరోగ్యం, సాంద్రతపెరుగుతుందని అన్నారు. వ్యవసాయాన్ని శాస్త్రబద్ధంగా, బాధ్యతాయుతంగా నిర్వహించేలా రైతులను చైతన్యం చేయాలన్నారు. పంట మార్పిడి,సెరికల్చర్ ,హార్టికల్చర్ ను ప్రోత్సహించాలని, వచ్చే సంవత్సరం నల్గొండ జిల్లాలో 1000 ఎకరాలలో సెరికల్చర్ పెంచాలని, అలాగే కూరగాయల సాగును ప్రోత్సహించాలని చెప్పారు. ప్రతి సంవత్సరం ఇతర రాష్ట్రాల



నుండి 4,500 కోట్ల రూపాయల విలువచేసేకూరగాయలు మనం దిగుమతి చేసుకుంటున్నామని, ఇలా ఖర్చు చేసే ఆదాయం అంతటిని రాష్ట్ర రైతులకే అందించాల్సిన బాధ్యత వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులపై ఉందన్నారు.వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ ఉంచేందుకు ఎఫ్ పి ఓ ల ద్వారా కోల్డ్ స్టోరేజ్ లను పెంచాలని, అలాగే వ్యవసాయయాంత్రీకరణ పట్ల దృష్టి సారించాలని ,త్వరలో ప్రారంభం కానున్న ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా సవ్యంగా నిర్వహించాలని, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద బ్యానర్ తో పాటు, రాష్ట్ర ప్రభుత్వం రైతులను ప్రోత్సహించిన 7 ధాన్యం వెరైటీలకు సంబంధించిన వివరాలను అందులో పేర్కొనాలని తెలిపారు. వివిధ మార్గాల ద్వారా రైతుకు ఎక్కువ ఆదాయం వచ్చేలా అన్ని శాఖల అధికారులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, భవిష్యత్తులో రైతును కాపాడుకుంటేనే అందరికీ మేలు జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ వ్యవసాయ, ఉద్యాన, సహకార, తదితర శాఖల సమీక్ష సందర్భంగా వివరాలను తెలియజేశారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ ,వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

# వర్షానికి కూలిన పూరి గుడిసె.. రోడ్డున పడ్డ నిరుపేద దంపతులు

# - ఆదుకోవాలని వేడుకోలు

## అనంతగిరి మండలం

## వాయిలసింగారం లో విషాదం



**అనంతగిరి మండలం, వాయిల సింగారం(ప్రజా జ్యోతి)సెప్టెంబర్ 25**

వరుసగా కురుస్తున్న భారీ వర్షాలకు నిరుపేద దంపతుల నివాసం నేలమట్టమైంది. మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామానికి చెందిన సంపంగుల నరసింహారావు, జ్యోతి దంపతుల ఇల్లు నిన్న రాత్రి కురిసిన వర్షానికి పూర్తిగా కూలిపోయింది.రెక్కాడితే డొక్కాడని ఈ కుటుంబం, పూరి గుడిసెలోనే జీవనం సాగిస్తోంది. ఇంటి గోడలు నాని ఒక్కసారిగా కుప్పకూలడంతో, ఉన్న కొద్దిపాటి సామాన్లు, బట్టలు, నిత్యావసర వస్తువులు శిథిలాల కిందనే ఉండిపోయాయి. అదృష్టవశాత్తు దంపతులు బయట ఉండడంతో ప్రాణాపాయం తప్పింది.ప్రస్తుతం వారు నిరాశ్రయులై, బంధువుల ఇంటి వద్ద, ప్లాస్టిక్ టార్పాలిన్ కింద తలదాచుకుంటున్నారు. ఇప్పటికే స్థానికుల ద్వారా రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు.“ఎన్నో ఏళ్లుగా ఈ గుడిసెలోనే ఉంటున్నాం. ఇప్పుడు ఇల్లు కూలిపోవడంతో ఎక్కడ ఉండాలో తెలియడం లేదు. ప్రభుత్వం మమ్మల్ని ఆదుకుని, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు గానీ, ఆర్థిక సాయం గానీ అందించాలి“ అని జ్యోతి కన్నీటి పర్యంతమయ్యారు.అధికారులు వెంటనే స్పందించి, నష్టాన్ని అంచనా వేసి, నిరుపేద దంపతులకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.